R.N.I. No. TEL TEL/2014/5772
PORU TELANGANA Telugu Dail

# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక

కరీంనగర్ సంపుటి : 11 | సంచిక : 314 శనివారం 11 అక్టోబర్ 2025 | ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ | పేజీలు : 04 వెల : 04









## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో

# రియలేస్టేట్ రంగానిది ప్రధాన పాత్ర

హైదరాబాద్, అక్టోబర్ 10 : రియల్ ఎస్టేట్ రంగం తెలంగాణ ఆర్థికాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుందని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైటెక్స్ నిర్వంహించిన నరెడ్కో తెలంగాణ 15వ ప్రాపర్టీ షోను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. దేశంలోనే అత్యధిక వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ అని, హైదరాబాద్ అభివృద్ధిలో రియలేస్టేట్ రంగం కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తీసుకొస్తున్న పురోగమక విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు హైదరాబాద్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాయని తెలిపారు. ఐటీ, ఫార్మా, ఏరోస్పేస్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాల విస్తరణకు రియల్ ఎస్టేట్ కీలక మౌలిక సదుపాయాలను అందిస్తోందని వివరించారు.

రియలేస్టేట్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని, ఇటీవల ఎకరం స్థలం రూ.177 కోట్లకు అమ్ముడు పోవడమే అందుకు నిదర్శనమని చెప్పారు. పర్యాటక రంగంలో రూ. 15 వేల కోట్ల పెట్టుబడులు లభించడం పెట్టుబడిదారులు, రియల్టర్ల విశ్వాసాన్ని మరింత పెంచిందని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్, పర్యాటక రంగాలు పరస్పరం మద్దతుగా ఉండి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్, నారెడ్కో ప్రెసిడెంట్ విజయ్ సాయి మేక, జనరల్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, కిరణ్, నారేడ్కో నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పీఎస్ రెడ్డి, ఎం. వెంకయ్య చౌదరి, పి.రవిరెడ్డి, స్వామీనాథన్, కాళీప్రసాద్, వెంకటేష్, హరిబాబు, దశరథ్ రెడ్డి, కిరణ్ ఇతర బిల్డర్లు, ప్రమోటర్లు తదితరులు పాల్గొన్నారు.




నరెడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన డిప్యూటీ సీయం భట్టివిక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు

## జోర్డాన్ లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులను

# స్వదేశానికి తీసుకురావాలి

- 22 నెలలు గడిచినా కాంగ్రెస్ గల్ఫ్ పాలసీ, NRI పాలసీకి అతి గతి లేదు
- కనీసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు దిక్కులేదు
- బిఆర్ఎస్ పాలనలో వలసలు వాపస్, కాంగ్రెస్ పాలనలో వలసలు మొదలు
- సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు జోర్డాన్ లో చిక్కుకున్న 12 మంది గల్ఫ్ కార్మికులను వెనక్కి రప్పించాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్

హైదరాబాద్ : ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్ లో చిక్కుకున్న 12 మంది వలస కార్మికుల ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, గల్ఫ్ బాధితులకు భరోసా ఇవ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తుండటం సిగ్గుచేటు. నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన గల్ఫ్ కార్మికులు దేశం కాని దేశంలో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బులు లేక, కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేదా బిఆర్ఎస్ పాలనలో వలసలు వాపస్ అయితే, ఇప్పుడు వలసలు మల్లా మొదలయ్యాయి. కాంగ్రెస్ పాలనలో ఉపాధి, ఉద్యోగాలు కరువై ఎడారి ప్రాంతాలకు వలస పట్టే దుస్థితి వచ్చింది. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే.. కాంగ్రెస్ పార్టీ వలస కార్మికుల కుటుంబాలను సైతం దారుణంగా వంచించింది. అభయ హస్తం మేనిఫెస్టోలో గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం అంటూ అనేక హామీలు ఇచ్చింది తప్ప, ఇప్పటి వరకు ఒక్కటీ అమలు చేయలేదు. ఏడాదిన్నర పాలన తర్వాత గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన అడ్వైజరీ కమిటీ ఏం చేస్తున్నట్లు? గల్ఫ్ కార్మికులు సంక్షోభంలో ఉంటే ఆ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, గౌరవ సభ్యులు, సభ్యులు ఏం చేస్తున్నట్లు? మేనిఫెస్టోలో చెప్పిన ఎన్నారైల సంక్షేమ బోర్డు, గల్ఫ్ సంక్షేమ బోర్డులకు అతీ గతి లేదు. విదేశాల్లో ఉన్న వలస కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేస్తానన్న టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ ఇప్పటికీ దిక్కులేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు చొరవ చూపి జోర్డాన్ లో ఉన్న గల్ఫ్ కార్మికులను వెంటనే తెలంగాణకు రప్పించేందుకు కృషి చేయాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశాం.





నిజామాబాద్ జిల్లా బోర్గాంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి దివంగత లక్ష్మి నరసమ్మ స్మారక కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## భారత సైన్యానికి 'విద్యుత్ రక్షక్'పై

# పేటెంట్

దిల్లీ: ఇండియన్ ఆర్మీకి చెందిన సమీకృత జనరేటింగ్ మానిటరింగ్, ప్రొటెక్షన్ అండ్ కంట్రోల్ సిస్టమ్ 'విద్యుత్ రక్షక్' కు పేటెంట్ హక్కు కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇటీవల దీనిని మేజర్ రాజ్‌ప్రసాద్ ఆర్ఎస్ ( అభివృద్ధి చేశారు. సంక్లిష్ట పరిస్థితుల్లో విద్యుత్తు వ్యవస్థలను కాపాడటంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. బహుళ జనరేటర్లు, పవర్ సిస్టమ్‌ల సమగ్ర పర్యవేక్షణ, రక్షణ, నియంత్రణలకు ఇది ఉపయోగపడుతుంది.

భారత సైన్యానికి 'విద్యుత్ రక్షక్'పై 2023 నుంచి 20 ఏళ్లపాటు ఈ పేటెంట్ హక్కును కల్పించారు. దీనికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ.. భారత సైన్యం సోషల్ మీడియాలో ఓ వీడియోను షేర్ చేసింది. ఆత్మనిర్భర్ భారత్ వైపు దేశం అడుగులు వేస్తున్న సమయంలో మేజర్ రాజ్‌ప్రసాద్ రూపొందించిన 'విద్యుత్ రక్షక్' తో భారత సైన్యం మరో ముందడుగు వేసిందని ఏడీజీపీఐ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. తక్కువ బరువుతో ఉండే ఈ యంత్రం ఎత్తైన, మారుమూల ప్రాంతాల్లో యాంత్రిక లోపాల పర్యవేక్షణ, నివారణ వంటి వాటి విషయంలో సైన్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.



# పిల్లల్ని పండగ చేసుకోనివ్వండి

## – సుప్రీం కోర్టుకు రాష్ట్రాల విజ్ఞప్తి

దిల్లీ: దిల్లీ ఎన్సీఆర్ పరిధిలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలోనే ఉన్నందున బాణసంచా విక్రయాలను నిషేధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఏప్రిల్ 3న తీర్పునిచ్చింది. ఈ విషయంపై పలు రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. దీపావళి కోసం పిల్లలు ఎదురుచూస్తారని.. పర్యావరణహితమైన బాణసంచాతో వారిని పండగ చేసుకోవడానికి అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరాయి. దీపావళి రోజున రాత్రి 8 నుంచి 10 వరకు రెండు గంటలపాటు పర్యావరణహితమైన బాణసంచా కాల్చడానికి అనుమతివ్వాలని ఎన్సీఆర్ రాష్ట్రాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనాన్ని కోరారు. కొన్ని షరతుల కింద రాష్ట్రాల్లో బాణసంచా వాడకాన్ని అనుమతించవచ్చని, జాతీయ పర్యావరణ ఇంజినీరింగ్ పరిశోధన సంస్థ ఆమోదించిన పర్యావరణహిత బాణసంచా మాత్రమే తయారు చేసి, విక్రయించేలా సూచించాలని తుషార్ మెహతా పేర్కొన్నారు. అత్యధిక పేలుడు స్వభావమున్న టపాసులు తయారు చేయకుండా రాష్ట్రాలు, దిల్లీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటాయని ధర్మాసనానికి (%ాబజూతీవఎవ జశీబతీ%) తెలియజేశారు. అదే విధంగా వ్యాపారులు అనుమతి పొందిన క్రాకర్లను మాత్రమే విక్రయించాలని.. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ మొదలైన ఏ ఇతర ఇ–కామర్స్ వెబ్‌సైట్లు కూడా బాణసంచాను ఆన్‌లైన్‌లో విక్రయించవద్దని సూచించారు. ఈ విషయంపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై


# పోరాడుతాం

## –తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఎల్ బీ నగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ కు చెందిన ప్రముఖ బీసీ నాయకుడు రామ్ కోటి 350 మంది అనుచరులతో కలిసి శుక్రవారం తెలంగాణ జాగృతిలో చేరారు. బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, జాగృతి అంటేనే పోరాటాల జెండా.. జాగృతి అంటేనే విప్లవాల జెండా అన్నారు. అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతామని తేల్చిచెప్పారు. జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లు ఉంటుంది.. అదే సమయంలో పిడికిలెత్తి పోరాటం చేయాల్సి కూడా ఉంటుందన్నారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని ఈ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రసవం కోసం ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లిన గర్భిణులకు కేసీఆర్ కిట్ తో పాటు ఆర్థిక సాయం అందించేవారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అది బంద్ అయ్యిందన్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదని.. ఏడాదిక 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు వారికి ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని మనం కొట్లాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.బీసీ రిజర్వేషన్ల సాధనపై సమాలోచనలు... స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై శుక్రవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీసీ నాయకులు, యూపీఎఫ్ నాయకులతో సమావేశమయ్యారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, జీవో 9 పై హైకోర్టు స్టే, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ గెజిట్ జారీ చేయడం సహా పలు అంశాలపై చర్చించారు.

# మరియా కొరీనాకు నోబెల్ శాంతి బహుమతి



దిల్లీ: ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి మరియా కొరీనా మచాడోను వరించింది. ఈ విషయాన్ని నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. వెనెజువెలాకు చెందిన మరియా కొరీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడినందుకు గానూ ఈ పురస్కారం లభించింది. అయితే, ఈ అత్యున్నత పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ ఏడాది మొత్తం 338 మంది ఈ శాంతి పురస్కారానికి నామినేట్ అవ్వగా.. అకాడమీ సభ్యులు మరియా వైపు మొగ్గుచూపారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మచాడోకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో మచాడో ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. గత ఏడాది కాలంగా అజ్ఞాతంలో జీవించాల్సి వచ్చిందని పేర్కొంది. ఆమె వెనెజువెలా పార్లమెంట్ సభ్యురాలిగా, దేశ విపక్ష నేతగా పనిచేశారు. వెనెజువెలా సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె.. శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యం కోసం కృషిచేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని నోబెల్ కమిటీ వెల్లడించింది.నోబెల్ శాంతి బహుమతిని 1901 నుంచి 105 సార్లు ప్రకటించారు.

# కుప్పలు కుప్పలుగా కరెన్సీ కట్టలు కిలోల కొద్దీ నగలు

## పదవీ విరమణ పొందిన ఓ ప్రభుత్వ ఇంజినీర్ సంపద చూసి షాకయిన అధికారులు

భోపాల్ : పదవీ విరమణ పొందిన ఓ ప్రభుత్వ ఇంజినీర్ సంపద చూసి అధికారులు షాకయ్యారు. లోకాయుక్త అధికారులు ఆయన ఇళ్లల్లో సోదాలకు వెళ్లగా.. కుప్పలు కుప్పలుగా కరెన్సీ కట్టలు కిలోల కొద్దీ నగలు బయటపడ్డాయి. ఆయన ఫామ్‌హౌస్‌లో దొరికిన 17 టన్నుల తేనె ను చూసి అధికారులు అవాక్కయ్యారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ప్రజాపనుల విభాగంలో చీఫ్ ఇంజినీర్‌గా పనిచేసి రిటైర్ అయిన జీపీ మెహ్రా లగ్జరీ లైఫ్‌స్టైల్ ఇది.ఓ అప్రకటిత ఆస్తుల వ్యవహారంలో తీగ లాగితే మెహ్రా బండారం బయటపడిందని ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. వివరాల్లోకి వెళితే ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో దర్యాప్తు చేస్తుండగా జీపీ మెహ్రా పేరు వినిపించింది. దాంతో అధికారులు ఆయనపై దృష్టిసారించారు. ఈ క్రమంలోనే భోపాల్, నర్మదాపురంలోని మెహ్రా నివాసాల్లో లోకాయుక్త అధికారులు తనిఖీలు చేపట్టారు. నలుగురు డీఎస్పీ ర్యాంక్ అధికారుల నేతృత్వంలో ఏకకాలంలో ఈ సోదాలు జరిగాయి.

శనివారం 11 అక్టోబర్ 2025

పోరు తెలంగాణ

R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily

డిజిటల్ తెలుగు దినపత్రిక



# బీసీ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి ఆమోదించాలి.

**-చింతకింది కుమారస్వామి బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి.**

**పోరు తెలంగాణ నల్లబెల్లి**



స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా ఉద్యోగ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు చట్టాన్ని ఆమోదించకుండా మోడీ ప్రభుత్వం వ్యహరించడం వల్లనే రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల ప్రక్రియలో అనేక ఆటంకాలు కలుగుతున్నాయనీ కుమారస్వామి అన్నారు. మండల కేంద్రము అయిన నల్లబెల్లి అంబేద్కర్ సెంటర్లో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టాన్ని గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ బీసీ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి ఆమోదించవలసిన బీసీ ప్రధాన మంత్రిని అంటున్న మోడీ బీసీల ఎడల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగానే తెలంగాణలో బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా పోతున్నాయ న్నారు. బీసీల రిజర్వేషన్లు అమలు జరగాలంటే తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం ఒక్కటే మార్గమని ఎందరో న్యాయకోవిదులు నిపుణులు చెప్పుతున్నా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్డినెన్స్ అని ఒకసారి జీవో అని ఒకసారి కాలయాపన చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల జీవో మీదా అగ్రకులాలు న్యాయస్థానాలకు వెళ్ళే అవకాశాలు కల్పించడం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్లు సాధించడానికి అన్ని రాజకీయ పార్టీలను బీసీ సంఘాలను కలుపుకొని ఐక్య కార్యాచరణ ద్వారా బలమైన ఉద్యమాన్ని నిర్మించి మోడీ ప్రభుత్వం బీసీ చట్టాన్ని 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ మోకా తప్పితే బీసీలు ఆగమై పోతారు కాబట్టి అన్ని రాజకీయ పార్టీల వెనుకాల ఉన్న బీసీలంతా రాజకీయాలకు అతీతంగా ఎక్కడికక్కడ జేఏసీలుగా ఏర్పడి బీసీ రిజర్వేషన్లను సాధించుకోవాలని అన్నారు అందుకు కావలసిన చొరవను బీసీ హక్కుల సాధన సమితి చూపుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ కడియాల క్రాంతి కుమార్ మండల నాయకులు కోల లింగయ్య, మామిళ్ల పెద్ద ఐలయ్య, జి రమేష్ ,బోడిగే నారాయణస్వామి, కే శ్రీను తదితరులు పాల్గొన్నారు

# సంస్కృతి నిర్మాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా కోటి దీపోత్సవం.

**-పటాన్చెరు పట్టణ పరిధిలో కోటి దీపోత్సవ కార్యక్రమం,**

**-కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా భావిస్తున్నాను మాదిరి ప్రిథ్వీరాజ్,**

**పటాన్చెరు నియోజకవర్గం ప్రతినిధి యువకిశోర్ అక్టోబర్ 10 పోరు తెలంగాణ.**

శివభక్తులు, బ్రహ్మశ్రీ దోర్భల గుణాకర్ శర్మ ఆధ్వర్యంలో సంస్కృతి నిర్మాణ్ ట్రస్ట్ వారు పటాన్చెరులో నిర్వహించబోతున్న మహా కోటి దీపోత్సవం కార్యక్రమానికి సంబంధించి ఆహ్వాన పత్రికను టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ కి ట్రస్ట్ సభ్యులుమర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఈ మహా దీపోత్సవం అక్టోబర్ 22వ తేదీ నుండి నవంబర్ 20వ తేదీ వరకు పటాన్చెరువు డివిజన్ పరిధిలోని వాల్యూ మార్ట్ ఎదురుగా జరగనుందని తెలిపారు. ఆహ్వానాన్ని స్వీకరించిన మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ లోకహితానికి, సమాజ శాంతి స్థాపనకు దోహదపడే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన సహకారం ఎప్పుడూ అందిస్తాను అని తెలిపారు. అదే విధంగా, నెలరోజుల పాటు మహోన్నతంగా జరగబోయే శ్రీ హరి హరుల మహా కోటి దీపోత్సవం లో పటాన్చెరు పరిధిలోని ప్రతి





భక్తుడు పాల్గొని దీపాలను వెలిగించి పటాన్చెరు పట్టణ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభను మరింత పెంచాలని ప్రజలను ఆయన కోరారు.

# బాల్కొండ కే జీ బీ వీ పాఠశాలకు ప్రయోగశాల పరికరాలు బహుకరించిన పారిశ్రామిక వేత్త

**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)**

బాల్కొండ మండల కేంద్రంలో గల కే జీ బీ వీ పాఠశాలకు ప్రయోగశాల పరికరాలు,మరియు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన చార్ట్ లు,మోడల్స్,ఫర్నిచర్ వస్తువులు,మొదలైన వాటిని ప్రముఖ పారిశ్రామిక వేత్త అయిన ఏనుగుల దయానంద్ రెడ్డి బహుకరించారు.ఇందుకు పాఠశాల ప్రత్యేక అధికారిణి గరిగే భవానీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు కూడా కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా మునుముందు పాఠశాలకు ఇంకా సహాయ సహకారాలు అందించాలని కోరారు,



# తపాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**పోరు తెలంగాణ పెద్దపల్లి ప్రతినిధి**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తమ గ్రామాల్లో ఏర్పాటు చేసిన బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ బి.నంద కోరారు.పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ లలో అందించే అన్ని రకాల సేవలను,బ్రాంచ్ ఆఫీసులో సైతం అందిస్తున్నట్లు తెలిపారు.స్పీడ్ పోస్ట్,పార్సెల్,సేవింగ్ బ్యాంక్,భీమాకు సంబంధించిన అన్ని రకాల సేవల కోసం తమ గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ నందు సంప్రదించాలని ఈ సందర్భంగా వారు సూచించారు.



# గజ దొంగలను మించిన మహిళ.

**- మహిళా కిలాడీ 18 కోట్ల మోసం,**

**-వైఎస్ఆర్ మాజీ ఎమ్మెల్యే పీ ఏ పేర్లు చెప్పి చీటింగ్,**

**- డబ్బులు అడిగిన వారిపై దాడి,**

**పటాన్చెరు నియోజకవర్గం ప్రతినిధి యువకిశోర్ అక్టోబర్ 10 పోరు తెలంగాణ పత్రిక.**





సంగారెడ్డి జిల్లా పటాన్చెరులో ఓ మహిళ 18 కోట్ల రూపాయల మోసానికి పాల్పడి, డబ్బులు అడిగిన మహిళలపై దాడి చేసిన ఘటన కలకలం రేపుతోంది. వైఎస్ఆర్ మాజీ ఎమ్మెల్యే పేరు చెప్పి మోసం చేయడమే కాకుండా, తన అనుచరులతో దాడికి పాల్పడటం స్థానికంగా చర్చనీ యాంశమైంది. పటాన్చెరు పరిధిలోని ఏపీఆర్ గ్రాండియా విల్లాలో నివసిస్తున్న విద్య అనే మహిళ, ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆయన పీఏ పేర్లను ప్రస్తావిస్తూ పలువురిని నమ్మించింది. మా వద్దకు 2 వేల కోట్ల ఫండ్ రాబోతోంది, కంటైనర్లు కొనాలి అంటూ పెట్టుబడి పేరుతో మహిళల వద్ద నుంచి కోట్లు వసూలు చేసింది.ఇంతటితో ఆగకుండా తక్కువ ధరల్లో బంగారం ఇప్పిస్తానని, ఇన్వెస్ట్ చేస్తే రెట్టింపు లాభం వస్తుందని చెప్పి డబ్బు, బంగారం రూపంలో సొమ్ములు దోచుకుందని ఆరోపణలు ఉన్నాయి. మొదట సికింద్రాబాద్ వారాసిగూడలో కార్యకలాపాలు సాగించిన విద్య, తరువాత పటాన్చెరుకు వలస వెళ్లి అక్కడే విల్లా అద్దెకు తీసుకుని కార్యకలాపాలు కొన సాగించింది. కొంతకాలం పాటు బాధితులను రేపు ఇస్తా, ఎల్లుండి ఇస్తా అంటూ నమ్మించుకుంటూ డబ్బులు తిరిగి ఇ వ వ్వ క ం ద ా తప్పించుకుంటోంది. చివరికి మహిళలు తమ డబ్బులు ఇవ్వాలని పట్టుబట్టగా, గురువారం వారిని ఏపీఆర్ గ్రాండియాలోని తన ఇంటికి పిలిపించింది.మాటామాట పెరిగి గొడవకు దారితీయడంతో విద్య తన భర్త దిద్ది రాజశేఖర్‌రెడ్డి, ఆయన తమ్ముళ్లు రంజిత్, మనిశివ, పనిమనిషి స్వప్న, నిఖిల్, అభితో కలిసి బాధితులపై రాడ్లు, కర్రలు, సుత్తెలతో దాడి చేయించినట్లు సమాచారం. ఈ దాడిలో కలమ్మ అనే మహిళ తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. డబ్బులు అడిగితే చంపేస్తాం అంటూ బెదిరించారని మరో బాధితురాలు పగిడిపాటి వెన్నెల ఫిర్యాదులోపేర్కొన్నారు.బాధితులు పటాన్చెరు పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేయగా, సీఐ వినాయకరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. గతంలోనూ పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాస్థాయి అండర్ 14 కబడ్డీ క్రీడలకు బాల బాలికల జట్ల ఎంపిక

**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం (డీఎస్సీ) జిల్లా క్రీడా మైదానం,బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగే కబడ్డీ పోటీలకు బాల్కొండ జోనల్ క్రీడాకారులను సెలక్షన్ నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని మండల క్రీడల అధికారి రాజ్ కుమార్ తెలిపారు.ఈ క్రీడలకు ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారిగా బట్టు రాజేశ్వర్ పాల్గొన్నారు,బాల్కొండ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం ప్రశాంత్ కుమార్ పోటీలలో వ్యాయామ పి ఆర్ టి యు మండల అధ్యక్షులు శ్రీనివాస్, డి టి ఎఫ్ మండల అధ్యక్షుడు ఓ శ్రీనివాస్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సురేష్ కుమార్, గోపి,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు,




# రామచంద్రాపురంలో గ్యాస్ సిలిండర్ పేలి యువకుడు మృతి,

**పటాన్చెరు నియోజకవర్గం ప్రతినిధి యువకిశోర్ అక్టోబర్ 10 (పోరు తెలంగాణ పత్రిక).**







రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందిన విషాదకర సంఘటన చోటు చేసుకుంది. భారతీనగర్ డివిజన్‌లోని ఎల్ఐజీ కాలనీ, ఇంటి నంబర్ 169లో గురువారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. ఇది రెండు అంతస్తుల భవనం. ఆ ఇంట్లో నివసిస్తున్న భాస్కర్ కుటుంబం రాత్రి గ్యాస్ సిలిండర్ లీక్ అవుతుండటాన్ని గమనించి జాగ్రత్తతో బయటకు వెళ్లారు. అయితే, భాస్కర్ కుమారుడు ఆనంద్ స్వరూప్ (22) గ్యాస్ సిలిండర్‌ను మార్చే ప్రయత్నంలో ఉన్నప్పుడు ఒక్కసారిగా పేలుడు సంభవించింది. సిలిండర్ పేలడంతో మంటలు చెలరేగి, ఆనంద్ స్వరూప్ తీవ్రంగా గాయపడ్డాడు.కుటుంబ సభ్యులు అతన్ని వెంటనే ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆనంద్ స్వరూప్ బీటెక్ విద్యార్థి అని కుటుంబసభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న మియాపూర్ ఏసీపీ శ్రీనివాసరావు, రామచంద్రాపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మంటలను ఫైర్ ఇంజన్ సిబ్బంది సమయానికి చేరుకుని ఆర్పివేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఘనంగా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు,

**పటాన్‌చెరు నియోజకవర్గం ప్రతినిధి యువకుశోర్ అక్టోబర్ 10 పోరు తెలంగాణ.**

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రాథమిక పాఠశాల చిన్నారుల కోసం రెండు వాటర్ ప్యూరిఫైయర్లు ఏర్పాటు చేశారు. వీటిని రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు లవణ్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేష్, సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తూర్పు శ్రీనివాస్ మాట్లాడుతూ తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకే కాకుండా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందిన రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సేవలు మరువలేనివి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, ఎం. సురేష్, అరుణ్ గౌడ్, బి. మురళి, రవీందర్ రెడ్డి, హరీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మానసిక ప్రశాంతతో సంపూర్ణ ఆరోగ్యం

**-కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ**


**కొత్తగూడెం అక్టోబర్ 10 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు**

అనవసర ఆలోచనలకు దూరంగా ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని తద్వారా పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ హైస్కూల్, చుంచుపల్లిలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంతే ముఖ్యమని అన్నారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలి, ఒత్తిడి, మరియు ఆందోళనల కారణంగా చాలా మంది మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. పనివత్తిడి, నిద్రలేమి, ఆరోగ్య అలవాట్లు మార్పులు, విచారణ, మానసిక స్థితి మార్పులతో మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని సుజాత నగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి .రమేష్ అన్నారు. చిన్నచిన్న సమస్యలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. మానసిక ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ పురుషోత్తం రావు, పి.నిరంజన్ రావు, సాహితీ పాల్గొన్నారు.




# ఎంపీవో పోస్టుకు ఎంపికైన పిట్టల పవన్ కుమార్

**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి**



పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం పిట్టలఎల్లయ్యపల్లె గ్రామానికి చెందిన పిట్టల పద్మ సాగర్ కుమారుడైన పిట్టల పవన్ కుమార్ గ్రూప్ 2 పరీక్ష రాయగా ఉత్తీర్ణుడై ఎంపీ ఓ పోస్టుకు ఎన్నికైనందున గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపి అభినందించినారు. స్థానికులు, మిత్రులు మా గ్రామం నుండి ఉన్నతమైన చదువులు కష్టపడి చదివిన పవన్ కుమార్ ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**కొత్తగూడెం అక్టోబర్ 10 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు**

శుక్రవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ మరియు ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పోరు తెలంగాణ
R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
డిజిటల్ తెలుగు దినపత్రిక



# ఐక్యరాజ్యసమితి వేదికపై భారత్ తరపున గళమెత్తిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ.

పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కే సదానందం. :-




ప్రపంచ దేశాలన్నీ కలిసి అభివృద్ధి చెందాలన్నదే భారతదేశం ఆశయం అని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అన్నారు. న్యూయార్క్‌లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి (యూయన్) రెండో కమిటీలోని మ్యాక్రో ఎకనామిక్ పాలసీ ప్రశ్నలు మరియు ఫైనాన్సింగ్ ఫర్ డెవలప్‌మెంట్ పై సాధారణ చర్చలో ఆయన భారతదేశం తరఫున ప్రసంగించారు. ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ "ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం సంక్షోభ దశలో ఉంది. వృద్ధి మందగించింది. ఇలాంటి సమయంలో ప్రపంచ వాణిజ్యం సమ్మిళిత వృద్ధికి ఇంజిన్‌లా పనిచేయాలి. న్యాయమైన, పారదర్శకమైన, సమగ్ర వాణిజ్య వ్యవస్థకే భారత్ ఎప్పుడూ మద్దతు ఇస్తుంది" అని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలు అవసరమని, అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతుక ప్రపంచ వేదికలపై వినిపించాలన్నది భారతదేశం అభిప్రాయం అని తెలిపారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో ) ఆధ్వర్యంలో ఉన్న అంతర్జాతీయ వ్యాపార నియమాలకు దేశాలన్నీ కట్టుబడి ఉండాలని ఆయన సూచించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యం గ్లోబల్ వ్యాల్యూ చైన్‌లో పెరగాలి, అప్పుల పారదర్శకత మరియు సమర్థవంతమైన నిర్వహణ అత్యవసరం అని ఎంపీ పేర్కొన్నారు. "సమ్మిళిత అభివృద్ధి సాధించాలంటే పెట్టుబడులను వేగంగా సమీకరించాలి. అన్ని దేశాలు కలిసికట్టుగా ముందుకు సాగితేనే స్థిరమైన ప్రపంచ అభివృద్ధి సాధ్యం" అని వంశీ కృష్ణ పిలుపునిచ్చారు.

# సీజేఐ పై దాడి అమానుషం

**-అంబేద్కర్ యువజన సంఘము పెద్దపల్లి జిల్లా నాయకులు అంబాల.కుమార్**

పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి అక్టోబర్ 10 :



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై దాడి అమానుషమని అంబేద్కర్ యువజన సంఘము పెద్దపల్లి జిల్లా నాయకులు అంబాల.కుమార్ ఈ మేరకు శుక్రవారం ఆయన ఓదెల మండలంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే విధంగా సీజేఐ గవాయిపై చేసిన దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు. నిందితుడైన న్యాయవాది రాకేష్ కిషోర్ ను బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేస్తోందన్నారు. సనాతన హిందూ ధర్మం పేరుతో మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టు ప్రాంగణంలోనే సీజేఐ గవాయి పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం వ్యక్తిగత దాడి కాదని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పునాదులపై జరిగిన దాడి అని తెలిపారు., భారతదేశపు రాజ్యాంగం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలపైన నేరుగా దాడులు చేస్తున్నవే అని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపర్చే ఈ ధోరణి, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రమైన ప్రమాదం అని అన్నారు. జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా తీర్పులు ఇచ్చారని, ఆయనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారం, దళిత సమాజ ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం, న్యాయ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లకు లోను చేయించే కుట్రగా తాము భావిస్తున్నామన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడి దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్నాయి అన్నారు.

# మహాత్మా గాంధీ సేవా రత్న పురస్కారం అందుకున్న డాక్టర్ టి.అరుణ కుమారి.

కొత్తగూడెం ఆర్ సి/ పాల్వంచ, అక్టోబర్ 10(పోరు తెలంగాణ):



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్ )పాల్వంచ నందు హిందీ అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ టి.అరుణ కుమారి మహాత్మా గాంధీ సేవా రత్న పురస్కారం లభించింది. ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రాకు చెందిన రుషి వైదిక విద్యాపీఠం వారు ఆమెకు ఈ అవార్డును అందజేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి దేశ సేవ, సమాజ సేవ, విద్యా సేవ, పరిశోధన, సాహిత్య రంగాలలో అత్యున్నత సేవలు చేసిన వారికి ఈ అవార్డు ప్రదానం చేయబడుతుంది. జాతీయ స్థాయిలో వందకు పైగా అభ్యర్థులు ఈ అవార్డు కోసం ప్రతిపాదనలు పంపించారు. రెండు వడపోతల అనంతరం తెలంగాణ రాష్ట్రం నుండి డాక్టర్ టి.అరుణ కుమారి ఈ అవార్డుకు ఎంపికయ్యారు. హిందీ భాషా అభ్యున్నతి కోసం, హిందీ విద్యార్థుల అభివృద్ధి కోసం, హిందీ సాహిత్య- భాషా రంగాలలో ఆమె నిర్వహిస్తున్న పరిశోధనల కోసం ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెకు ఒక మెడల్, ప్రశంసా పత్రం అందజేయబడింది. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. పద్మ ఆమెను మరొకసారి కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థి బృందం తరపున శాలువతో సన్మానించారు. గతం లో రాష్ట్రస్థాయిలో స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్న డాక్టర్ టి.అరుణ కుమారి ఈనాడు జాతీయస్థాయిలో ఇటువంటి అవార్డు లభించడం కళాశాలకు ఎంతో గర్వకారణం అని పలువురు ఆమెను ప్రశంసించారు.

## రామగుండం నియోజకవర్గం అధ్యక్షులు పోలవేణి నరేష్ ఆధ్వర్యంలో బందు విజయవంతం.

పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కే సదానందం. :-

స్థానిక రామగుండం నియోజకవర్గం తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొలవేణి నరేష్ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గంలో తెలంగాణ బంద్ భాగంగా బంద్ పిలుపును ఇవ్వడం జరిగింది. ఈరోజు బంద్ విజయవంతం జరిగింది రాష్ట్రంలో బీసీలను అణిచివేస్తున్న తెలంగాణ బంద్ కు పిలుపు ఇవ్వడం తో పెద్దపల్లి జిల్లా రామగుండం లో తెలంగాణ బీసీ ప్రజా సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు రాళ్లబండి ప్రసాద్, రామగుండం అధ్యక్షులు పోలవేణి నరేష్, రామగుండం ఉపాధ్యక్షులు గర్వంగుల శ్రీకాంత్ గౌడ్, ఎనగందుల మల్లేష్, మత్రి శంకర్, మిల్ పూరి శ్రీకాంత్, పొన్నాల సంహిత్, నాయిని అన్వేష్, ఆకుల వినయ్, మహేష్, నిహాల్ , నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని బందును విజయవంతం చేశారు.



# యువపరివర్తన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా లో 60 మందికి ఉద్యోగావకాశాలు.




పోరు తెలంగాణ వర్ధన్నపేట

గ్రామీణ యువతకు ఉజ్వల భవిష్యత్తు దిశగా అడుగులు లివర్ధన్నపేట యువ పరివర్తన కార్యాలయంలో నిత్యం ఉపాధి శిక్షణ నేర్పించబడును. గ్రామీణ యువతి, యువకులకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రముఖ సంస్థ కె.ఎస్.డబ్ల్యూ.ఎ యువపరివర్తన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. జాబ్ మేళా లో 200 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా స్కిల్ ఉన్న 60 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు లభించాయి.

**ఉపాధికి వేదిక: యువపరివర్తన్**

విద్య పూర్తి చేసుకున్నప్పటికీ, ఉద్యోగాలు దొరకక ఇబ్బంది పడుతున్న గ్రామీణ ప్రాంత యువతకు వృత్తి నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో యువపరివర్తన్ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఏరియా మేనేజర్ నరేష్ కెంచ అన్నారు.
ప్లేస్ మెంట్ కో ఆర్డినేటర్ బెల్లంకొండ వెంకట్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువతకు సరైన వేదిక కల్పించి, వారిని కార్పొరేట్ ప్రపంచానికి పరిచయం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో యువపరివర్తన్ కార్యాలయంలో నిత్యం కంప్యూటర్,కుట్టు మిషన్ శిక్షణ, నర్సింగ్ అసిస్టెంట్ శిక్షణాలు ఇవ్వడంతో పాటు ఉపాధి కల్పిస్తామని యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎల్టిసి మేనేజర్ రంజిత్ తెలిపారు. యువపరివర్తన్ వంటి సంస్థలు చేపడుతున్న ఈ కార్యక్రమాలు, గ్రామీణ నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, యువత ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతాయని వర్ధన్నపేట ఎస్.ఐ ఎన్. సాయిబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయానికి మూలవిరాట్ విగ్రహం అందజేత

**-ఏడు లక్షలు రూపాలయతో కానుక..**

పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి

పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 10 ఓదెల: కాల్వశ్రీరాంపూర్ లో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయానికి మూల విరాట్ అయ్యప్ప విగ్రహాన్ని సుమారు ఏడు లక్షల రూపాయలతో అందచేయడం జరుగుతుంది. ఈ విగ్రహాన్ని ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన గొగురి స్వప్న-వెంకటేశ్వర యాదవ్ కుమారులు క్రాంతి,మణిదీప్ కుటుంబ సభ్యులు కాల్వశ్రీరాంపూర్ లో నవంబర్ 05 న జరగబోయే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి అందజేస్తున్న సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడు వారి కుటుంబ సభ్యులపై ఉండాలని కోరుకుంటున్నానమని. ఓదెల మండల అయ్యప్ప భక్త మండలి కమిటీ కోరుకుంటుంది అని తెలిపారు.



## బి ఆర్ ఎస్ బీజేపీ కుటిల యత్నాల వలనే బీసీ ల రిజర్వేషన్ లకు కంటగింపైంది

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి/ పాల్వంచ, అక్టోబర్ 10(పోరు తెలంగాణ):


పాల్వంచ మండలం జగన్నాథపురం లో కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ చేసిన కుట్రలు కుతంత్రాల వలనే బీసీ ల రిజర్వేషన్ తాత్కాలికంగా నిలిపివయబడిందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ఆమోదించి రాష్ట్ర గవర్నర్ ఆమోదానికి పంపిందని కానీ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం దానిని పెండింగ్ లో పెట్టడం వలనే స్థానిక సంస్థల ఎన్నికలకు కోర్టు స్టే విధించిందన్నారు. బీసీ ల రిజర్వేషన్ ల కోసం ముఖ్యమంత్రి భగీరథ ప్రయత్నాలు చేశారన్నారు. కేంద్రం,గవర్నర్,ప్రతిపక్షాలు కలసి రాకున్నా ప్రభుత్వం ఒంటరిగా పోరాడిందన్నారు. ఎవరు ఎన్ని కుటిలయత్నాలు చేసిన బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి,కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు,వై వెంకటేశ్వర్లు, కొండం పుల్లయ్య,బాదర్ల బాబూజీ, సమ్మెట అప్పారావు,బానోతు బాలాజీ నాయక్,కామాచారి, తవడోజు బ్రహ్మచారి,నునావత్ దేవా తదితరులు పాల్గొన్నారు.



## డీసీసీ నియామకం కోసం టీపీసీసీ అబ్జర్వర్ల నియామకం

**-ఖైరతాబాద్ అబ్జర్వర్ గా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

కొత్తగూడెం అక్టోబర్ 10 తెలంగాణ పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు



తెలంగాణపీసీసీ అబ్జర్వర్ల నియమకాన్ని ప్రకటిచించారు. ఈ మేరకు తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ వెల్లడించారు. 33 జిల్లాలతో పాటుగా మున్సిపల్ కార్పొరేషన్ లకు 22 మంది ఏఐసీసీ అబ్జర్వర్లతో పాటుగా 84 మంది పీసీసీ అబ్జర్వర్లను ప్రకటించింది. ఇందులో ఎంపీ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా సీనియర్లను నియమించింది. ఈ పరిశీలకు నియమకంలో మహిళ నేతలకు సైతం అవకాశం కల్పించారు. ఖైరతాబాద్ జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా శక్తిసిన్హా గోహిల్, టీపీసీసీ అబ్జర్వర్లుగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వరావ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు లను ప్రకటించారు. ఏఐసీసీ ఆదేశాలను అనుసరించి అబ్జర్వర్లు డీసీసీ ఆశావాహుల రెజ్యూమ్ పరిశీలించి పూర్తిస్థాయిలో వివరాలు సేకరించి, అధిష్టానానికి అందజేయనున్నారు.

## అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటి బంగారు పతకాలు సాధించిన ఐపిఎస్ విద్యార్థులు.

పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కే సదానందం. :-

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్ 10 : జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు బంగారు పథకాలు సాధించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో బుధవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.జి. ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 14 సంవత్సరాల బాలుర విభాగంలో ఏం సంప్రీత్ 100, 200 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, జి హర్షవర్ధన్ 600 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికై పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని, శారీర దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,శివ, సతీష్ మమత పాల్గొన్నారు.




## పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం

పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా.

జిల్లా పంచాయితి అధికారి, మంచిర్యాల గూగుల్ మీట్ ఆదేశాల ప్రకారం, సమస్త పంచాయతి కార్యదర్శులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈక్రింది సూచనలు చేయడం జరిగింది.

1. గ్రామ పంచాయతీలకు 2019-20 నుండి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు 6 సం .లలో విడుదలైన నిధులు మరియు ఖర్చుల వివరాలు ఈరోజు ఇపంచాయతీ లాగిన్ నందు తప్పనిసరిగా ఎంట్రీ చేయాలి. ఇట్టి పని పూర్తి చేయించిన అనంతరం మాత్రమే పంచాయితీ కార్యదర్శులు వెళ్లాలి.
2. జిపిఓ లు గ్రామ పంచాయతీ కి వచ్చినప్పుడు గ్రామ పంచాయతీ లో వీకర్ సెక్షన్ కోసం ప్లాట్లు ఇచ్చి ఇళ్లు కట్టించిన వివరాలు, ఇందిరమ్మ ఇండ్ల వివరాలు, గ్రామంలో ఉన్న ప్రభుత్వ భవనాలు, హాస్పిటల్, స్కూల్స్, గుడి, మసీదు మరియు చర్చి ల వివరాలు వారికి అందజేయాలి.
3. అన్ని గ్రామ పంచాయతీలలో నవంబర్ వరకు 100 శాతం ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలి.
4. తడి పొడి చెత్త వేర్వేరు సంచులలో సేకరించాలి. ఇలా చేస్తూ దీపావళి లోపు ప్రతీ ఊరు ను స్మార్ట్ గా ఉంచాలి.
5. డ్రై డే నిర్వహించి అట్టి ఫోటోలను గ్రూపులో పోస్ట్ చేయాలి.
6. ఎంపీడబ్ల్యూ వర్కర్ల యొక్క ఆగస్టు నెల వేతనాలు టీఎస్ బి పాస్ అకౌంట్ నందు జమ అయినందున, తక్కువ అమౌంట్ జమ కాకుండా క్లియర్ గా ఉన్న జీపీ లలో చెక్కు వ్రాసి స్పెషల్ ఆఫీసర్ సంతకాలలో సిద్ధంగా ఉండాలి.



R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక
శనివారం 11 అక్టోబర్ 2025

# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను అందజేసిన మడిపెల్లి మల్లేష్.

పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కే సదానందం. :-




రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన ఇనుగాల నరేందర్ రెడ్డి, మెడివెల్లి శ్రీనివాస్ గార్లు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా ఇరువురు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవతో గురువారం రోజున గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కు బాధితుల చెక్కు లు రావడంతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు బాధితులకు శుక్రవారం రోజున ఒకటవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి చెక్కు లను అందజేశారు అనంతరం బాధితులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ మా పేదలకు ఒక వరంగామారిందని మెరుగైన వైద్యం కోసం అప్పులు చేసి వైద్యం చేయించుకోవడం జరిగిందని మేము ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా మాకు ఈ కష్ట సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ యొక్క డబ్బులు రావడం చాలా ధైర్యంగా మరియు ఆనందంగా ఉందని బాధితులు తెలిపారు మాకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము మరియు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మా ఒకటవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ మాకు చెక్ అందజేయడం జరిగిందని బాధితులు తెలిపారు ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు ఇనుగాల నరేందర్ రెడ్డి,మెడివెల్లి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడాన్ని విరమించుకోవాలి.

పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కే సదానందం. :-




ఐ ఎఫ్ టి యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ.భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడన్ని విరమించుకోవాలని, సంక్షేమ పథకాలను నేరుగా ప్రభుత్వమే కార్మిక వర్గానికి అందజేయాలని, ఆ పథకాలను మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రోగ్రెసివ్ భవన ఇతర నిర్మాణ కార్మిక యూనియన్( ఐఎఫ్ టి యు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా పరిపాలన అధికారి (ఏవో. ) గకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు. రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, జిల్లా అధ్యక్షులు ఈ నరేష్.లి లు పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పుతు కార్మిక వర్గ సంక్షేమ పథకాలను క్రమ క్రమంగా ఎత్తివేసే ఆలోచనలో ఉన్నదని దీని తక్షణమే విరమించుకోవాలని, నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే ఈ స్కీములను అందజేయాలని, సాధారణ మరణానికి, మ్యారేజ్ గిఫ్ట్, మెటర్నటీ, హాస్పిటలైజేషన్ కు, శాశ్వత అంగవైకల్యానికి నిధులు పెంచాలని అన్నారు. రాష్ట్రంలో లక్షలాదిమంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని, వీరికి అడ్డాల వద్ద, పని స్థలాల్లో భద్రత, రక్షణ పరికరాలు ఇవ్వడం లేదని తక్షణమే కార్మిక వర్గానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. 50 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి 6000 రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ( ఐ ఎఫ్ టి యు ) జిల్లా నాయకులు ఎం దుర్గయ్య, ఐ రాజేశం,ఎం కొమరయ్య, బి రాజనర్స్, కే మల్లేశం, తిర్రి బాలకృష్ణ, నారాయణ. తదితరులు పాల్గొన్నారు.ఈ నరేష్ అధ్యక్షులు ఐ ఎఫ్ టీ యు పెద్దపల్లిజిల్లాకమిటీ.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.

పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కే సదానందం. :-



పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి చౌరస్తా నుండి చీకురాయి మొదటి గేటు వరకు జరుగుతున్న నూతన డబల్ రోడ్డు పనులను శుక్రవారం రోజున మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తో మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావుమాట్లాడుతూ. పెద్దపల్లి పట్టణంలోని చౌరస్తా నుండి మొదటి రైల్వే గేట్ వరకు డబల్ రోడ్డు నిర్మాణ పనులు దాదాపు 3.5 కోట్ల రూపాయలతో పనులు మొదలు పెట్టడం జరిగిందని మరోవైపు డ్రైనేజ్ నిర్మాణానికి 40 లక్షల రూపాయలు వెచ్చించడం జరుగుతుందని మొత్తం నాలుగు కోట్ల రూపాయలతో పెద్దపల్లి పట్టణానికి ముఖద్వారంగా ఈ యొక్క రోడ్డు నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ నుండి వచ్చేందుకు వీలుగా మూలసాల,భోజన్నపేట నుండి పెద్దపల్లి వచ్చే వారికి సులువుగా ఉంటుందని ఈ డబల్ రోడ్డు పనులు దశలవారీగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు పెద్దపల్లి పట్టణంలో 40 కోట్ల పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పెద్దపల్లి పర్యటన వచ్చినప్పుడు 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అట్టి పనులను త్వరలో ప్రారంభిస్తామని అలాగే ముఖ్యమంత్రి ని మరొక్క 50 కోట్ల రూపాయలు అడగడం జరిగిందని వారు కూడా సానుకూలంగా స్పందించారని ప్రతినిధులు రాగానే పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నటువంటి పెద్ద మసీద్ వద్ద ఆర్డిఓ ఆఫీసులో 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ మరియు చందపల్లిలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల నూతన వాటర్ ట్యాంకులు నిర్మించడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణ ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని పెద్ద మసీద్ వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనుల నేపథ్యంలో కొంత తాగునీటికి ఇబ్బందులు వస్తాయని దయచేసి పెద్దపల్లి పట్టణ ప్రజలు సహకరించాలని అన్నారు. అలాగే పెద్దమ్మ నగర్ నుండి షమీం కిరాణం వరకు అదేవిధంగా తెలుగువాడ స్మశానవాటిక నుండి చందపల్లి కెనాల్ వరకు డివైడర్ పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుందని త్వరలోనే డివైడర్లు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకోవడానికి ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని వారికి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మున్సిపల్ ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, కిరణ్ మున్సిపల్ సిబ్బంది మాజీ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి,

పటాన్చెరు నియోజకవర్గం ప్రతినిధి యువకిశోర్ అక్టోబర్ 10 (పోరు తెలంగాణ).

పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా ఆదివారం 12 తారీఖున గుమ్మడిదల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఐదేళ్ల లోపు ఉన్న ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి శ్రీమతి ఉమాదేవి, వైద్యాధికారులు డాక్టర్ ఎస్. మాధుకర్, డాక్టర్ ప్రత్యూష, వెలుగు కోఆర్డినేటర్ కృష్ణ, గుమ్మడిదల మున్సిపాలిటీ ప్రతినిధి రాములు, సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఈఓ లు శ్రీనివాస్, డి. శాంతారావు, సూపర్వైజర్లు వణకుమారి, శ్రీలక్ష్మి, ఏఎన్ఎమ్లు తదితరులు పాల్గొన్నారు. మండలంలో ప్రతి బూత్ వద్ద అవసరమైన సిబ్బంది, ఔషధాలు, మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని అధికారులు సూచించారు.



# బీరంగూడ,కిష్టారెడ్డిపేట మధ్య రహదారిలో 1.50 కోట్లతో జంక్షన్ల అభివృద్ధి.

**-బీరంగూడకి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటా ఎమ్మెల్యే.**

పటాన్చెరు నియోజకవర్గం ప్రతినిధి యువ కిషోర్ అక్టోబర్ 10 (పోరు తెలంగాణ )

బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట ఔటర్ రింగ్ రోడ్ వరకు రూ.68 కోట్ల వ్యయంతో చేపట్టిన 100 ఫీట్ల రహదారి విస్తరణలో భాగంగా మండే మార్కెట్ జంక్షన్, గ్రీన్ ఫీల్డ్ జంక్షన్, పటేల్ గూడ డబుల్ బెడ్ రూమ్ జంక్షన్ల అభివృద్ధి కోసం రూ.1.50 కోట్ల నిధులు కేటాయించినట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు, శుక్రవారం ఆయన రెవెన్యూ, మున్సిపల్, ట్రాఫిక్ పోలీసులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి జంక్షన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధిచెందుతున్న బీరంగూడ%-%కిష్టారెడ్డిపేట రహదారి పరిధిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఈ రహదారి విస్తరణకు 68 కోట్ల రూపాయలు కేటాయించి 100 ఫీట్ల రహదారిగా రూపుదిద్దుకున్నదని గుర్తుచేశారు. అభివృద్ధి నిధులతో పాటు, గ్రీన్ ఫీల్డ్ జంక్షన్లో శివాజీ విగ్రహం, పటేల్ గూడ డబుల్ బెడ్ రూమ్ జంక్షన్లో మహాత్మా గాంధీ విగ్రహంలను తన సొంత నిధులతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలో వీటి పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అదే విధంగా సింఫనీ కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు పూర్తయినట్లు తెలిపారు.




# బీఎస్ఎన్ఎల్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా కరీంనగర్‌లో సామాజిక మరియు పర్యావరణ కార్యక్రమాలు



పోరుతెలంగాణ న్యూస్ అక్టోబర్ 11, కరీంనగర్ ప్రతినిధి సాయినిమల్లేశం కరీంనగర్:

కరీంనగర్‌లో బీఎస్ఎన్ఎల్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్), కరీంనగర్, తన సిల్వర్ జూబ్లీ (2000%-%2025) వేడుకలలో భాగంగా ఈ రోజు పలు సామాజిక మరియు పర్యావరణ కార్యక్రమాలను నిర్వహించింది. దేశ సేవలో బీఎస్ఎన్ఎల్ 25 ఏళ్ల ప్రస్థానంలో మరొక స్మరణీయ రోజుగా ఇవి నిలిచాయి.

1. వృక్షారోపణ కార్యక్రమం:

బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ భవన్, కరీంనగర్ ప్రాంగణంలో వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా బీఎస్ఎన్ఎల్ ప్రకృతిపై తన అంకితభావాన్ని, పర్యావరణ పరిరక్షణ పట్ల తన కట్టుబాటును మరోసారి వ్యక్తపరచింది.

2. ప్రభుత్వ వృద్ధాశ్రమం మరియు వికలాంగుల గృహ సందర్శన:

బీఎస్ఎన్ఎల్ అధికారులు మరియు సిబ్బంది కర్మా?నా గడ్డ సమీపంలోని ప్రభుత్వ వృద్ధాశ్రమం మరియు వికలాంగుల గృహాన్ని సందర్శించి, అక్కడి నివాసితులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా బీఎస్ఎన్ఎల్ తన సామాజిక బాధ్యతను చాటుకోగా, సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను సమాజంతో పంచుకునే భావాన్ని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమాలకు శ్రీ పొన్నం అజయ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్), బీఎస్ఎన్ఎల్ కరీంనగర్, నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా డీఈలు శ్రీ దోరా, శ్రీ రమేష్, శ్రీ వెంకటేశ్, శ్రీ సతీష్, ఎస్డీఈలు శ్రీ ధనుంజయ్, శ్రీ సంతోష్, జేటీఓ శ్రీ కిషన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు బీఎస్ఎన్ఎల్ యొక్క పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవ పట్ల అంకితభావాన్ని ప్రతిబింబిస్తూ, దేశాన్ని అనుసంధానం చేస్తున్న బీఎస్ఎన్ఎల్ యొక్క 25 ఏళ్ల విశిష్ట ప్రస్థానంలో మరొక సువర్ణ అధ్యాయంగా నిలిచాయి.

# మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పిటీసీలు.

పోరు తెలంగాణ కాల్వ శ్రీరాంపూర్ ప్రతినిధి.

కాల్వ శ్రీరాంపూర్ పెగడపల్లి గ్రామంలో అనారోగ్య కారణ వల్ల మృతి చెందిన వేల్పుల వీరమల్లు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి, ఓదెల జడ్పిటిసి గంట రాములు యాదవ్ ,వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాజీ ఉప సర్పంచి, జంగా సుఖేందర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ జంగా శ్రీనివాస్ రెడ్డి, నూనేటి కుమార్ యాదవ్, కూకట్ల నవీన్ యాదవ్, జంగ స్వామి రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు బోవేణి శీను, మేకల సాయిలు, పింగిలి సత్యనారాయణ రెడ్డి , తదితరులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,



# రాజమల్లు పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళ్లులు అర్పించిన రాణా ప్రతాప్ రెడ్డి .

పోరు తెలంగాణ నల్లబెల్లి

నల్లబెల్లి మండలం నందిగామ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు ఇంగోలి రాజమల్లు అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకుని రాజమల్లు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి . వారివెంట బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ,జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు , మండల కార్యదర్శి మర్రి నాగరాజు ,ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి గౌడ్ ,యువ మోర్చా మండల నాయకులు తిమ్మాపురం శివ ,నందిగామ గ్రామ బూత్ అధ్యక్షులు చెట్టుపెల్లి విజేందర్ ,నందిగామ పార్టీ నాయకులు జంగిలి వెంకటరాజం పద్మ , గుగులోతు బిక్షపతి ,మెడిపెల్లి రమేష్ ,భూక్యా ప్రభాకర్ ,చెన్నయ్య , కుమారస్వామి ,రవి ,తల్ నాయక్ , పైడి తదితరులు పాల్గొన్నారు.



Published, Editor, Owned by : KONDA PRAVEEN KUMAR, Printed at Vasu Offset Printers, Gangareddy Road, Town & Mdl, District : Mah504208 (T.S.) Published at H.No. 5-126, Beet Bazar, Laxettipet Town & mdl, District : Mancherial 504215 (T.S.). Editor : Konda Praveen

R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
పోరు తెలంగాణ
శనివారం 04 అక్టోబర్ 2025

## అక్రమ కేసుల ఆత్మ హత్య

పోరుతెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా



వేమనపల్లి మండలములో కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అరాచకానికి నిండు ప్రాణం బలి అయింది. వేమనపల్లి బీజేపీ అధ్యక్షులు ఏట మధుకర్ ఉరి వేసుకొని చనిపోవడం జరిగింది. దీనికీ కారణము మండలమునకు చెందిన కొంధరు కాంగ్రేస్ నాయకులు పెట్టిన అక్రమ కేసులు అని ఆయన రాసిన సూసైడ్ నోట్ ద్వారా తెలుస్తుంది. జరిగిన స్టాలానికి బీజేపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దీనిపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## దగా పడ్డ చెన్నూర్ గడ్డ

పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు::

చెన్నూరు పట్టణం లో కాంగ్రెస్ పార్టీకి కార్యకర్త ముత్యాల రవి కుమార్ గౌడ్ చేసిన వాక్యలు చర్చ నీయంగ మారాయి. కొంటమండి బి ఆర్ ఎస్ కార్యకర్తలతో కలిసి వచ్చే సర్పంచ్, ఎంపీ పీటీసీ మరియు జెడ్ పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి మరియు అసెంబ్లీ ఎన్నికల్లో గడ్డం వివేక్ వెంకటస్వామిని ఓడించి బాల్క సుమన్ ని భారీ మెజారిటీ తో గెలిపించి చూపిస్తాం అని చెప్పారు.



## మనపల్లి.మండలంలోని నీల్వాయి గ్రామంలో విషాదం

పోరు తెలంగాణ ప్రతినిధి, మంచిర్యాల జిల్లా.



సద్దుల బతుకమ్మ రోజు మహిళలను కులం పేరుతో దూషించాడని బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మాధూకర్ పై అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసులు..... అవమానం భరించలేక మాధూకర్ సమీప అటవీ ప్రాంతంలో ఉరి పోసుకొని ఆత్మహత్య.... మధూకర్ మృతికి అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో పోలీసులు అక్రమ కేసు బనాయించారంటూ బీజేపీ శ్రేణుల ఆరోపణ... నీల్వాయి-చెన్నూర్ ప్రధాన రహదారిపై బయిటాయించి రాస్తారోకో చేపడుతున్న బీజేపీ శ్రేణులు,కుటుంబీకులు.... ఎస్ఐ పై కేసు నమోదు చేసి విధుల నుండి తొలగించే వరకు మృతదేహాన్ని తీసేదే లేదంటూ భీష్మించుక కూర్చున్న బీజేపీ శ్రేణులు,కుటుంబీకులు

## ఘనంగా డీజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కే సదానందం. :-

తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా డిజేఎఫ్ యూనియన్ పనిచేస్తుందని అధ్యక్షులు కన్నూరి రాజు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి,జాతీయ పిఆర్ఓ మామిడి స్వామి,జిల్లా అధ్యక్షులు కన్నూరి రాజు ఆధ్వర్యంలో డిజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా జర్నలిస్టులకు పది లక్షల ప్రమాద బీమా త్వరలో అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కన్నూరి రాజు,ప్రధానకార్యదర్శి కన్నూరి జేష్ కుమార్,ఉపాధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్,ప్రచారకార్యదర్శి మాదేశి శ్రవణ్,శ్రీధర్,షేకిల్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాస్తా రోకో.

పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా.



మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ సమాజ్, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా లో బీసీలకు వ్యతిరేకంగా హైకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా రాస్తరోకోను నిర్వహించడం జరిగింది ఈ సందర్భాన్ని ఉద్దేశించి. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ , బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా కూడా బీసీలకు రావాల్సిన హక్కులు రాకుండా పోవడం వల్ల బీసీలు వెనుకపాడుకు గురవుతున్నారని , ఈ రాష్ట్రము లో అనేక రకమైన బీసీ ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని బీసీ ప్రజలందరికీ హామీ ఇచ్చి ఆ మేరకు ఈ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవోను తీసుకొని రావడం జరిగింది. ఆ మేరకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ముందు పోతున్న తరుణంలో అగ్రవర్ణా లైలా రెడ్డిలు ఈ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లడం జరిగింది. నిన్న హైకోర్టులో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ను ఆపుతూ స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఆపడం జరిగింది. ఈ తీర్పు బీసీ మెజార్టీ ప్రజల మనోభాలకు వ్యతిరేకంగా ఉంది అని అన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఇప్పటికైనా మెజారిటీ ప్రజలైన బీసీలకు అనుకూలంగా వ్యవహరించి బీసీలకు దక్కాల్సిన విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించడానికి ముందుకు రావాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ , టిఆర్ఎస్ బిజెపిలో ఉన్న బీసీ నాయకులందరూ ఏకతాటిపై వచ్చి బీసీ ప్రజలకు రావాల్సిన రిజర్వేషన్లు సాధించడంలో ముందు బాగానే ఉండాలని, లేనిపక్షంలో బీసీ ప్రజల ముందు మిమ్ములను దోషులుగా నిలబెడతామని హెచ్చరించడం జరిగింది. ఇప్పటికైనా హైకోర్టు కు అన్ని రాజకీయ పార్టీలను బీసీ రిజర్వేషన్ల పైన తమ అభిప్రాయాలు చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని బీసీ సంఘాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని బీసీల రిజర్వేషన్ల ను 9 షెడ్యూల్లో పెట్టడం కోసం కేంద్రం పైన ఒత్తిడి తీసుకొని రావాల్సిందిగా సూచించడం జరిగింది. కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు బీసీల ప్రజల మనోభాలతో చెలగాటం ఆడితే రాబోవు కాలంలో రాష్ట్రాన్ని స్తంభింప చేయడం జరుగుతుందని, అగ్రవర్ణాలు కూడా బీసీలకు రావాల్సిన హక్కులకు అడ్డుపడితే తెలంగాణలో అగ్రవర్ణ ఎమ్మెల్యేలు ఎంపీలకు ఓట్లతో బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కర్నే శ్రీధర్, ఏదునూరి రమేష్, విద్యార్థి ఉద్యమ నాయకుడు చేరాల వంశీ, బొలిశెట్టి లక్ష్మణ్, గరిగే చేరాలు, వైద్య భాస్కర్, వైద్య రవి, కట్కోజుల రమణాచారి, వి కంటి రవీందర్, నరసింహ చారి, రాళ్ల బండి రాజన్న, తదితరులు పాల్గొన్నారు

## దాంపూర్ ధర్మారంలో జల్దీ క్షేత్రాలను సందర్శించిన వ్యవసాయ అధికారులు.

పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా.

భీమారం మండలంలోని దాంపూర్ మరియు ధర్మారం గ్రామంలో వరి పంట క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ సందర్శించారు. వరి పంటలో ఆకు చుట్టు పురుగు, కాండం తొలుచు పురుగు మరియు బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు గమనించినట్టు తెలపడం జరిగింది. దీని నివారణకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ 75 శాతం, ఎస్సీ 200 గ్రామ్స్ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 60ఎంల్ లేదా వేప నూనె 1500 పీపీఎం 500 ఎంల్ మరియు హెక్సాకోనజోల్ంజేనిబ్ 500 గ్రామ్స్ , ప్లాంటోమైసిన్ 80 గ్రామ్స్ ఎకరానికి కలుపుకొని పిచికారి చేయవలసిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బొల్లంపల్లి అరుణ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.



## డీ జే ఎఫ్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు.

పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా.

మంచిర్యాల జిల్లా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కమిటీ అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్చార్జి కోల శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు మదుచారి, బుంగ సురేందర్, రాజేందర్ ,మధు ,రాజేష్, కునారపు రవి, తదితరులు పాల్గొన్నారు



## బీసీ సంఘాల ఆధ్వర్యంలో భీమారం బంద్.

పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా.

హైకోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో భీమారం మండల కేంద్రంలో బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బీసీ వర్గాల నేతలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పలు షాపులను మూసివేసి, మంచిర్యాల%-%చెన్నూరు జాతీయ రహదారిపై బాటాయించి నిరసన తెలిపారు. బీసీ నాయకులు మాట్లాడుతూ, “బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడానికి రెడ్డి జాగృతి నేతలు ప్రయత్నించడం దారుణం. బీసీలను తక్కువ చేసి మాట్లాడుతున్నారు. రిజర్వేషన్లు ఇవ్వకపోతే బీసీల శక్తి ఏంటో చూపిస్తాం” అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ ఐక్య వేదిక నాయకులు పాల్గొనగా, వారికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు సంఘీభావం తెలిపారు.




# ఆశాలకు ప్రమోషన్లు ఇవ్వాలి : సిఐటియు

గద్వాల అక్టోబర్ 10

ఆశ వర్కర్ల సమస్యలపై కమిషనరేట్ ను ముట్టడించిన సందర్భంగా ప్రభుత్వము, అధికార యంత్రాంగం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ఆశ వర్కర్లు అందరికీ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ వాలంటరీ %డ% కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు అనుబంధం) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీత డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక వాల్మీకి కమిటీ హాల్లో జరిగిన గద్వాల,ఉప్పేర్ పిహెచ్ సి ల మహాసభలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తున్నప్పటికీ ప్రమోషన్ల విషయంలో అన్యాయానికి గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే విధి నిర్వహణలో ఎంతో మంది ఆశ వర్కర్లు, ఎటువంటి ప్రమోషన్లు అందుకోలేక మధ్యలోనే మరణించారని వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి సహకారం అందడం లేదన్నారు. కమిషనర్ ముట్టడి సందర్భంగా ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పిస్తామని, వెయిటేజ్ మార్కులు నిర్ణయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకపోగా అదనపు పని భారాలతో ఇబ్బందులకు గురి చేస్తున్నదని విమర్శించారు. సంవత్సరాల పాటు సేవలు చేసిన ఎటువంటి ప్రమోషన్లు లేక ఆశలు పదవి విరమణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అర్హులైన ఆశలకు ఏఎన్ఎం లుగా ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, ఇచ్చిన హామీ ప్రకారం ఆశలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఆశ వర్కర్ల పోస్టులో భర్తీ చేయాలని పారితోషికం లేని పనులు చేయించరాదని డిమాండ్ చేశారు. అనంతరం ఉప్పేరు గద్వాల పిహెచ్ సి ల వారిగా నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఉప్పేర్ పిహెచ్సి అధ్యక్ష కార్యదర్శులుగా నర్సింగమ్మ, పద్మ, ఉపాధ్యక్షులుగా అభేద, వరలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా కల్పన,కవిత, కోశాధికారిగా లక్ష్మి, కమిటీ సభ్యులుగా రాధా, సుజాత, పావని, సాయమ్మ, గోవిందమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. గద్వాల పిహెచ్సి అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీదేవి, పద్మ, ఉపాధ్యక్షులుగా శ్వేత, సునీత, సహాయ కార్యదర్శులుగా లక్ష్మీ, జయలక్ష్మి, కోశాధికారిగా రమాబాయి, కమిటీ సభ్యులుగా కే లక్ష్మి, కవిత, నాగ ప్రమీల, జయమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి వివి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.




## కళాశాల మరమ్మత్తుల పనులకు భూమి పూజ

దేవరకద్ర అక్టోబర్ 10

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరమ్మతు పనుల నిమిత్తం గతంలో స్థానిక శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి కి విన్నవించడం జరిగింది,దానికి స్పందించిన ఎమ్మెల్యే 18లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది, శుక్రవారం రోజు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సూచన మేరకు పనులు ప్రారంభించుటకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ఊర్మిళ దేవి, పంచాయత్ రాజ్ శాఖ ఏఈ రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఫారుక్ , దేవస్థాన చైర్మన్ బిసు నరసింహారెడ్డి , కొండ గోవర్ధన్ రెడ్డి , నర్వ శ్రీనివాసరెడ్డి , కొండ అంజన్ కుమార్ రెడ్డి , కమ్మరి బాలస్వామి , ఉమిగారి వెంకటేష్ , రఘువర్మ , గౌని రాము , అర్జున్ చారి , తూట్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు



## వ్యవసాయ ఆస్పిరేషనల్ జోన్ వర్చువల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వస్తున్న ఎంపీ డీకే అరుణ

నారాయణపేట జిల్లా అక్టోబర్ 10

తెలంగాణాలో వెనకబడిన నారాయణపేట జిల్లాని వ్యవసాయ రంగంలో ముందుకు తీసుకెళ్లాలనే దూరదృష్టితో ఆస్పిరేషనల్ జిల్లాగా గుర్తించడంలో కీలక పాత్ర పోషించిన మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ నారాయణపేట జిల్లా, జజాపూర్ రైతువేదిక దగ్గర రేపు అనగా 11-10-2025 ఉదయం 10.00 గంటలకు విశ్వ గురువు,భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్ గా ప్రారంభించే కార్యక్రమానికి ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారు మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి రానున్నారు.



## మూలమల గ్రామంలో ఆర్టీసీ బస్సులు నిలిపివేత

ఆత్మకూరు మండలం అక్టోబర్ 10

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో గ్రామస్తులు ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. ప్రస్తుతం మస్తీపురం గ్రామంలో బీటీ రోడ్డు వేస్తున్న నేపథ్యంలో మూలమల్ల గ్రామం మీదుగా గద్వాల నుండి ఆత్మకూరుకు ఆర్టీసీ బస్సులో నడుస్తున్నాయి. కేవలం అవసరాలకు నిమిత్తం మాత్రమే మూలమల గ్రామం మీదుగా ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని. ఎన్నడూ కూడా ఆర్టీసీ బస్సులు మూలమల గ్రామం మీదుగా ప్రయాణించలేదని గ్రామస్తులు వాపోతున్నారు. మూలమల్ల గ్రామం మీదుగా ఆర్టిసి బస్సులను నడపాలని గ్రామస్తులు ధర్నా నిర్వహించారు.

